అరటి ధరలపై చిగురిస్తున్న ఆశలు

- ప్రస్తుతం టన్ను ధర ఇరవై వేలు
-రైతు ఇంట - సంక్రాంతి పంట

విశాలాంధ్ర- పులివెందుల: నష్టాల ఊబిలో కూరుకుపోయిన రైతాంగానికి ఎట్టకేలకు ఊరట లభించింది. అరటి ధరలు ఒక్కసారిగా పుంజుకోవడంతో సాగు రైతుల మోముల్లో చిరునవ్వులు తొంగిచూస్తున్నాయి. నెలల తరబడి పెట్టుబడులు కూడా రాని పరిస్థితుల్లో ఉన్న రైతులకు ఈ ధరల పెరుగుదల ఆశల వెలుగును నింపింది. ఇప్పటివరకు మార్కెట్ ముఖం కూడా చూడని వ్యాపారులు, ఇప్పుడు అరటికాయల కోసం వెంపర్లాడుతున్న దృశ్యం కనిపిస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో అరటి టన్ను ధర రూ.20 వేల దాకా పలుకుతుండడం రైతులకు ఊరటనిచ్చే అంశం. కొద్ది రోజుల క్రితం వరకూ ధరల పతనంతో పంటను ఎలా అమ్మాలన్న ఆందోళనలో ఉన్న రైతులు, ఇప్పుడు లాభాల మాట మాట్లాడడం విశేషం. డిమాండ్ పెరగడం, సరఫరా తగ్గడం, వినియోగం విస్తరించడం వంటి కారణాలతో ధరలు ఎగబాకినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే సాగు ఖర్చులు తీరడమే కాకుండా, రైతుకు నిజమైన లాభం దక్కే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ ధరల పెరుగుదల తాత్కాలికమై పోకుండా, రైతుకు స్థిర ఆదాయం అందించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది. మార్కెట్‌పై మధ్యవర్తుల ఆధిపత్యం తగ్గి, రైతు చేతికి న్యాయమైన ధర చేరితేనే ఈ చిరునవ్వులు శాశ్వతమవుతాయని రైతులు ఆశిస్తున్నారు నూతన సంవత్సరం, సంక్రాంతి పండగలు మాత్రం వారి మోముల్లో నవ్వులు పూయిస్తున్నాయి. ఇళ్లలో ఆనందాల వెలుగులు నింపుతున్నాయి. దసరా, దీపావళి సమయంలో ధరలు తగ్గడంతో వ్యాపారులు కొనుగోలుకు ముందుకు రాలేదు. విధి లేక రైతులు తోటల్లోనే చెట్ల మీద కాయలు వదిలేయాల్సి వచ్చింది. వారం రోజుల నుంచి అరటిని టన్ను రూ. 20 వేలకు కొనుగోలు చేసి గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. రెండు నెలల క్రితం టమాట 114 పెట్టెలు(3,648 కిలోలు) రూ. 20 వేల నుంచి రూ.40 వేలు పలికింది. నేడు నాణ్యతను బట్టి రూ.70 వేల నుంచి రూ.1.20 లక్షలు పలుకుతోంది. వేసవిలో ఐదు రోజులకు ఒక కోత వచ్చే టమాట.. శీతాకాలంలో రంగు మారడానికి పది రోజుల సమయం పడుతుంది. దీంతో మార్కెట్లో డిమాండ్ ఏర్పడింది. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ధరలు పెరగకముందు రోజూ నాలుగు వేల బాక్సుల దిగుబడులను పొరుగు రాష్ట్రాలకు తరలించేవారు. ప్రస్తుతం వెయ్యి మాత్రమే తమిళనాడు, గుంటూ విజయవాడకు ఎగుమతి చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా టమాట 3 వేల ఎకరాల్లో సాగులో ఉంది. ప్రభుత్వం మరింత స్పందించి అరటి రైతులకు ఇదే తరహాలో బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ప్రజల ఆకాంక్షల మేరకు మదనపల్లి జిల్లా కేంద్రం ఏర్పాటు

నూతన అన్నమయ్య జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి
అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టీకరణ

విశాలాంధ్ర-మదనపల్లి : ప్రజల ఆకాంక్షల మేరకు మదనపల్లి కేంద్రంగా ఏర్పాటైన నూతన అన్నమయ్య జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం నూతన అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని అధికారికంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. నూతన కలెక్టరేట్ ప్రారంభానికి ముందు కలెక్టరేట్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం నూతన జిల్లా కలెక్టరేట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు.

అంబరాన్నంటిన మదనపల్లి జిల్లా విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి కేంద్రం గా జిల్లా ఆవిర్భావమైన శుభ సందర్భంగా మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ భాషా ఆధ్వర్యంలో బుధవారం విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,షాజహాన్ బాషా, టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు పఠాన్ ఖాదర్ ఖాన్,1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి,మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్, ఆర్.జె.వెంకటేష్, నవీన్ చౌదరి,జంగాల వెంకటరమణ,రెడ్డి షంషీర్,రామిశెట్టి కృష్ణ (కమలామ్రి),జనసేన దారం అనిత,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,మోడెం సిద్ధప్ప,రాట కొండ శ్రీనివాసనాయుడు,కొరముట్ల నాగరాజు,కంచర్ల చింటూ,రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు తలారి రాధమ్మ, బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు,మండిపల్లి మధు సూదన్ రెడ్డి,జెసిబి వేణు,బాలమాలి శేఖర్,రెడ్డి రాయల్, మంజునాథ్, ఎంఎస్పీ జాతీయ నాయకులు నరేంద్రబాబు, పెద్దసంఖ్యలో కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సౌమ్యనాథ స్వామి సన్నిధిలో జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -నందలూరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామిని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ బుధవారం నాడు దర్శించుకున్నారు. ఆయనను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతించి, ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి, ఆలయ చరిత్రను వివరించారు. అనంతరం తీర్థ,ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఆయన వెంట రాజంపేట సబ్ కలెక్టర్ భావన, తాసిల్దార్ అమరేశ్వరి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ మరుగుదొడ్లకు మరమ్మత్తులు

విశాలాంధ్ర-చిట్వేలు : ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నందు ఉన్నటువంటి పంచాయతీ పబ్లిక్ మరుగుదొడ్లు గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమా మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో మరమ్మతులు నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలోనే కాకుండా దూర ప్రాంతాల నుండి ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన మరమ్మతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఎలాంటి రుసుము లేకుండా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది కోఆప్షన్ సభ్యుడు అన్సర్ భాష, కస్తూరి మని, హాజరత్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్...

విశాలాంధ్ర-చిట్వేల్ : మాజీ ఎమ్మెల్యే డా.గుంటి వెంకటేశ్వర ప్రసాద్ మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర. పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. జనసేన మండల నేతలు మాదాసు నరసింహ, మద్దూరు మన్మథ, పవన్ రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సంకల్పమే విజయం - ఇదే నూతన శకం సందేశం

- ఆశలతో అడుగేయనున్న కొత్త సంవత్సరం
- నేడు ఆంగ్ల సంవత్సరాది

విశాలాంధ్ర -పులివెందుల: నిమిషాలు గంటలై.. గంటలు రోజులై.. రోజులు వారాలై.. వారాలు నెలలై.. కాలచక్రం మరోసారి ముందుకు సాగింది. జనవరి ఒకటో తేదీతో నూతన శకం ఆరంభమైంది. ఆంగ్ల సంవత్సరాది అయినా ప్రజల మనసుల్లో ఇది పర్వదినమే. గత ఏడాది మిగిల్చిన కష్టాలు, నష్టాలు, ఆపదలను వెనక్కి నెట్టి కొత్త ఆశలు, కొత్త సంకల్పాలతో ప్రజలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గడిచిన ఏడాది చాలామందికి పరీక్షల కాలంగా నిలిచింది. ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక ఒత్తిడులు, అనిశ్చిత పరిస్థితులు ప్రజల జీవితాలను ప్రభావితం చేశాయి. అయినా "రేపు ఇంకా మంచిదే" అన్న ఆశను వదలకుండా నూతన సంవత్సరాన్ని హర్షాతిరేకాలతో ఆహ్వానించారు. ఉదయం నుంచే దేవాలయాల్లో భక్తుల సందడి కనిపించింది. కుటుంబ శ్రేయస్సు, సమాజ శాంతి, దేశాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటూ, ఐక్యత, సహనంతో ముందుకు సాగాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. నూతన శకం అంటే కేవలం క్యాలెండర్ మార్పు కాదు. ఆలోచనల్లో మార్పు, జీవితానికి కొత్త దిశ. గడిచిన ఏడాది చేదు అనుభవాలను పాఠాలుగా మలుచుకుని, మంచి విలువలతో ముందుకు సాగితేనే కొత్త సంవత్సరానికి నిజమైన అర్థం చేకూరుతుంది.

'తుంగా' ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సంబరాలు..

బాణాసంచా కాల్చి.. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి..

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : గత ఏడాదికి వీడ్కోలు పలికి 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్థానిక పురపాలిక 5 వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకట్రామిరెడ్డి సారథ్యంలో ఘనంగా వేడుక జరిగింది. తన కార్యాలయంలో అభిమానులు, శ్రేయోభిలాషులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, హితులు, సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో తుంగా భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వెంకట్రామిరెడ్డి స్వయంగా ఆహుతులకు భోజనాలు వడ్డించారు. పట్టణ ప్రజల జీవితాలలో ఈ ఏడాది వెలుగులు వికసించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తుంగా వెల్లడించారు. ముఖ్యంగా రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండడం ద్వారా కర్షకుల లోగిళ్ళు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరించిన తుంగా వారితో కరచాలనం చేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ బాణసంచా కాల్చారు. అంతకుముందు వెంకటరామిరెడ్డి పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, స్నేహితులు, అభిమానులకు 2026 క్యాలెండర్లు, డైరీలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విందు భోజనం ఆరగించారు.

పార్టీకి పునర్వైభవం తీసుకొస్తా : టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్

విశాలాంధ్ర -మైలవరం : జిల్లాలో టిడిపికి పునర్ వైభవం దిశగా కృషి చేస్తానని టిడిపి జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం జమ్మలమడుగు మైలవరం మండలాలలో పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అన్ని స్థానాల్లో టిడిపి గెలిచే విధంగా ప్రణాళిక రచిస్తామని ఆ దిశగా పార్టీలోని సీనియర్ నాయకులను కలుపుకొని పోతామని తెలిపారు. గత సంవత్సరం కంటే 20 26 సంవత్సరంలో మరింత నూతన ఉత్సాహంగా పనిచేసే రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలను టిడిపి గెలుచుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా ప్రజలకు టిడిపి తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు కొండయ్య యాదవ్, సూర్యాపేద్దిరాజు యాదవ్, జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజేషన్ సెక్రటరీ వేల్పుల నరసింహులు యాదవ్, కార్యదర్శి బాల హుస్సేన్ రెడ్డి,సునీల్, వివేకానంద రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలు మనోధైర్యాన్ని పెంపొందిస్తాయి

విశాలాంధ్ర -నందలూరు : క్రీడలు మనోధైర్యాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని విశ్రాంత రైల్వే స్టేషన్ మేనేజర్ ఆనంద్ కుమార్, విశ్రాంత లోకో పైలట్ కమాల్ భాష, సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్ లు పేర్కొన్నారు. స్వర్ణంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్ గ్రూప్ 27 వ వార్షికోత్సవ సందర్భమున ఆ సంస్థ అధ్యక్షులు వేపగుంట శ్యామ్ రాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం నాడు నిర్వహించిన కబడి పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎంప్లాయిస్ సంగ్ కార్యదర్శి రవికుమార్, రైల్వే ఎలక్ట్రికల్ ఉద్యోగి రాజేష్, సీనియర్ క్రీడాకారులు బూదెల ప్రభాకర్, పల్లె గ్రీష్మంత రెడ్డి, స్కౌట్ సభ్యులు పెంచలయ్య, అభిషేక్, హర్ష, అమృతరాజ్, రూపేష్, జయ కుమార్, మనోజ్, నరసింహ, జస్వంత్,నాయనపల్లి సాయి, ఓలిమి సుధా, కుట్టి, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అత్యధిక మండలాలు కలిగిన జిల్లాగా వైయస్సార్ కడప జిల్లా

రాజంపేట, నందలూరు, వీరబల్లె, సుండుపల్లె నాలుగు మండలాలు జిల్లాలో విలీనం
2025 సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకం
జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో రాజంపేట నియోజకవర్గం కలవడంతో అత్యధిక మండలాలు కలిగిన జిల్లాగా వైయస్సార్ కడప జిల్లా నిలిచిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, రాజంపేట ఏఎస్పీ మనోహర్ కుమార్ హెగ్డేలతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గంలోని 4 మండలాలు రాజంపేట, నందలూరు, వీరబల్లె, సుండుపల్లె జిల్లాలో విలీన మైనట్లు తెలిపారు. ప్రస్తుతం 40 మండలాలతో రాష్ట్రంలోనే అత్యధిక మండలాలు గల జిల్లాగా నిలిచిందన్నారు.ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలు కడప జిల్లాలోని రాజంపేట నియోజకవర్గంలో భాగంగా ఉంటాయన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని 4 మండలాలు కలవడంతో ప్రస్తుతం కడప జిల్లా జనాభా 22 96,497కు చేరిందన్నారు. అలాగే నందలూరులోని సౌమ్యనాథ ఆలయం, తెలుగు వాగ్గేయకారుడు అన్నమాచార్యుల గ్రామం తాళ్లపాక కడప జిల్లాకు రావడం జరిగిందన్నారు. కడప జిల్లా దేశవ్యాప్తంగా హార్టీ కల్చర్ హబ్ గా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇందుకు రాజంపేటలోని 4 మండలాల్లో పండించే బనానా, చీని, నిమ్మ, మామిడి, బొప్పాయి వంటి పంటలు తోడు కావడంతో కడప జిల్లాకు హార్టికల్చర్ హబ్ గా మారడానికి మరింత ఊతమిస్తుందన్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన రాజంపేట రెవెన్యూ డివిజన్‌కు మౌలిక వసతుల్లో ఎలాంటి ఇబ్బందులు లేవని ఇంకా ఏమైనా కావాల్సి ఉంటే సమకూరుస్తామన్నారు. వైయస్సార్ కడప జిల్లాకు 2025 సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకమైన సంవత్సరంగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా నీతి అయోగ విడుదల చేసే యాస్పిరేషనల్ డిస్ట్రిక్స్ విభాగంలో అన్ని పారామీటర్లలో ప్రథమ స్థానాన్ని సంపాదించి దేశంలోనే ప్రథమ ర్యాంకును సాధించినందుకు గర్వంగా ఉందని జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజా పరిషత్ సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) విధానాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ ప్రోగ్రాం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు జిల్లాలో ప్రతిరోజు 10వేల మందికి పైగా మధ్యాహ్నం భోజన పథకం కింద పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అలాగే జిల్లావ్యాప్తంగా మరో 33 స్మార్ట్ కిచెన్‌ల పనులు వివిధ దశల్లో పురోగతిలో వున్నాయని జనవరి 26 నుంచి అమల్లోకి వస్తే 1.29 లక్షల మందికి విద్యార్థులకు ప్రతిరోజు రుచికరమైన పౌష్టికాహారం అందించే విధంగా లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఉపాధి అవకాశాలు రావడానికి తోడ్పడుతుందని తెలిపారు. జిల్లాకు తలమానికంగా నిలిచిన గండికోట లో అత్యంత వైభవంగా గండికోట ఉత్సవాలను జనవరి నెలలో 11, 12, 13 తేదిలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఇందుకు సంబంధించి సలహాలు సూచనలు తెలియ. చేయాలని కోరారు. నూతన సంవత్సర వేడుకలను అధికారులందరూ తమ వంతు బాధ్యతగా జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్, పాఠశాలలలో విద్యార్థులతో జరుపుకోవాలని సూచించారు అలాగే ముఖ్యంగా యువత నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా జరుపుకోవాలన్నారు. అనంతరం జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థి హక్కులు ప్రశ్నిస్తే.. రౌడీ షీట్ ఓపెన్ చేస్తారా?

మాజీ ఏఎస్ఎఫ్ నాయకులు వెంకట రాములు డిమాండ్

విశాలాంధ్ర-పులివెందుల : విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య మరియు యువజన సమాఖ్య నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం రౌడీ షీట్ ను ఓపెన్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు తొండూరు స్థానిక కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇవ్వగలం పాదయాత్ర సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు తోడి నేడు విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ఖండించారు.తక్షణమే ఓపెన్ చేసిన రౌడీషీట్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.తమ హక్కులపై ప్రశ్నిస్తున్న విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బత్తల శివతేజ ఏఐటియుసి నాయకులు బత్తల మల్లేష్ అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవాచారి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర కానుకగా ముందస్తు పెన్షన్ పంపిణీ!

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసుల రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సాధారణంగా ప్రతి నెలా 1వ తేదీన ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను, నూతన సంవత్సరం సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు అందజేసింది.ఇందులో భాగంగా కడప నగరంలోని 22వ డివిజన్, భోల పద్మావతమ్మ వీధిలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్ప గారి మాధవి పాల్గొన్నారు. 12 డివిజన్ లో నిపకీరు పల్లె లో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడీ స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద వారికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ ముందుకెళుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకెళుతున్నామన్నారు. ఒకటవ తేదీ ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్ దారులకు పెన్షన్ అందిస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిశెట్టి చంద్రశేఖర్, 22వ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసులు, 12వ డివిజన్ ఇంచార్జ్ మణికంత రెడ్డి, శంకర్ రెడ్డి, శివ, లాయర్ గౌతమ్ కిషోర్, 24వ డివిజన్ ఇంచార్జ్ అశోక్ రెడ్డి, నాయకులు జయంత్, గణేష్, చంద్రశేఖర్, రేషన్ డీలర్ యోగానంద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యం :తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే వివధ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పని చేద్దాం అని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలిపిన మొట్టమొదటి సారిగా బుధవారం సాయంత్రం తిరుపతి జిల్లా కలెక్టర్ రైల్వేకోడూరు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు.జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పూలబొకి అందజేసి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సమన్వయంతో పని చేద్దామన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తిరుపతి రెవిన్యూ డివిజన్,తిరుపతి జిల్లా గా పేర్లు వ్రాయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తిరుపతి, రైల్వేకోడూరు ప్రాంతాలలో ఫారెస్ట్ విస్తీర్ణం స్టేట్ లో రెండవ స్థానంలో ఉందన్నారు. కాపాడుకోవాల్సిన ప్రధాన భాద్యత మన అందరిపైన ఉందన్నారు.కడప రేణిగుంట జాతీయ రహదారి ఫోర్ వే పనులు జరుగుతున్నాయి, పూర్తి అయితే ఈ ప్రాంత వాసులకు తిరుపతికి ప్రయాణ సమయం తగ్గిపోతుందన్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ మాట్లాడుతూ రాయచోటి జిల్లా వలన రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోవడంతో తక్షణం స్పందించి మంత్రి ఉప సంఘాన్ని వేయడం జరిగిందన్నారు.రాజకీయ పార్టీల నాయకులు స్థానిక ప్రజల ఇబ్బందులను మంత్రి ఉప సంఘం దృష్టికి తీసుకుపోవడంతో అన్ని కోణాల్లో సుదీరంగా చర్చించి రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలిపారన్నారు. దీంతో నియోజవర్గ ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.ప్రభుత్వ అధికారులు,రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు అబినందనలు తెలిపారు.ఈ సమావేశంలో తిరుపతి రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ బి రామమోహన్ రావు, తహశీల్దార్ కోనేటి అమర్ నాథ్, డిప్యూటీ తహశీల్దార్ లు మానస, గల్లా రమణ, రాజకీయ పార్టీల నాయకులు పంతగాని నరసింహప్రసాద్, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్,పోకల మణి,మౌలా పఠాన్, పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, అంకిపల్లె భువనేశ్వర్, ముత్యాల కిషోర్,నాగోలు అమర్ నాథ్, తిమ్మిశెట్టిపల్లి మణి, ఇజెఎసి నాయకులు ముత్యాల పెంచలయ్య, ఎస్ఎన్ శ్రీనివాసులు,పి రాజశేఖర్,ఎం తులసి తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు తండ్రి మృతి, కొడుకు పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె మండలంలో బుధవారం విషాదకర సంఘటన వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. చౌడేపల్లి మండలం, బోయకొండ సమీపంలోని యానాది పాళెం కు చెందిన నరసింహులు (56), సాలమ్మ దంపతులు మదనపల్లి మండలం, మేడిపల్లి వద్ద ఉన్న నిసార్ అహ్మద్ కు చెందిన మామిడి తోటలో 40ఏళ్లుగా కాపలాగా ఉంటూ ఆ తోటలోనే నివాసముంటున్నారు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. కాగా తండ్రి నరసింహులు, కుమారుడు రాజు లు మంగళవారం తోటకు ఆనుకుని ఉన్న వంకలోకి చేపల వేటకు వెళ్లారు. అక్కడ ఉన్న ఓ పాము తండ్రి కొడుకులను కాటేసింది. ఇద్దరు మేడిపల్లికి చెందిన ఓ వ్యక్తి వద్ద మంతరించు కున్నారు. అయితే బుధవారం ఉదయం తండ్రి కొడుకులు తీవ్ర అస్వస్థతకు గురియ్యారు. వెంటనే ఇద్దరిని కుటుంబ సభ్యులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించే లోపే నరసింహులు మృతి చెందాడు. అతని కుమారుడు రాజు పరిస్థితి విషమంగా మారింది. మరణవార్త తెలియగానే కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తాలూకా పోలీసులు విచారిస్తున్నారు.

హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మదనపల్లి జిల్లా కేంద్రం చేయడంపై నాయకులు ప్రజలు సంబరాలు చేసుకు న్నారు. నారా లోకే ష్ పాదయాత్రలోనా చంద్రబాబు నాయుడు ఎన్నికల సభలలో ఇచ్చిన హామీ మేరకు మదనపల్లిను జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు చేయడంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ బిసి నాయకుడు ఎగువపల్లి తలారి రామచంద్ర ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి వేడుకలు చేసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాఠశాల నుండి ర్యాలీగా వచ్చి స్థానిక బస్టాండులో మానవహారంగా నిలబడి ప్రభుత్వా నికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రతాప్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి నారాయణ, ప్రధానోపాధ్యాయుడు వేమ నారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గూటం ఈశ్వరప్ప, మాజీ సర్పంచ్ రియాసత్ అలీ ఖాన్, సుధాకర్ రెడ్డి, మల్లెల సర్పంచ్ శ్రీకంఠ రెడ్డి, చిన్నపరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, భజంత్రీ రామచంద్ర, తలారి మంజునాథ, మల్లెం శివప్ప, కొత్తకోట శ్రీకాంత్, మల్లా కుల నరసింహులు, రమేష్ రెడ్డి, కార్యం సుబ్రహ్మణ్యం, నంది మూర్తి, పెనుగొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి టిడిపిలో చేరికలు

విశాలాంధ్ర-రామసముద్రం : మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష సమక్షంలో వైసిపి నుండి టిడిపిలో చేరికలు జరిగాయి బుధవారం మండలంలోని మూగవాడి పంచాయతీ ఎర్ర పల్లి గ్రామంలో 50 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు స్వయంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి నూతనంగా మదనపల్లి జిల్లా ఏర్పాటు చేయడం చూసి మార్పు వచ్చిందని అందుకు సంకేతమే వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారని చెప్పారు కార్యక్రమంలో మదనపల్లి టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

వైభవంగా శ్రీ పట్టాభిరాముని ద్వాదశ వేడుకలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: తితిదే ఆధ్వర్యంలోని స్థానిక శ్రీపట్టాభి రామాలయంలో బుధవారం ద్వాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ఉపవాసంతో పాటు జాగారం ఉండి బుధవారం తెల్లవారిజామున 4గంటలకు ఆలయ ఉత్తర ద్వార తలుపులను వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య తెరిచారు. సీతా సమేత రాముడు సైతం ఉత్సర ముఖంగానే భక్తులకు దర్శన మిచ్చారు.బుధవారం ద్వారాలు తెరుచుకోవడంతో పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని ఉత్తరద్వార ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాధికారి కృష్ణమూర్తి, నాగరాజు, వేదపండితులు కృష్ణస్వామి, బాషికాచార్యులు, శీనాస్వామి, భక్తులు పాల్గొన్నారు.

మదనపల్లె జిల్లాకు మదనపల్లె పేరే పెట్టాలి

విశాలాంధ్ర-మదనపల్లి :తాళ్లపాక అన్నమాచా ర్యులు (అన్నమయ్య) తెలుగు సాహితీ చరిత్రలో అత్యంత విశిష్టమైన స్థానాన్ని కలిగిన వాగ్గేయ కారుడు,గొప్ప కవి, విష్ణుభక్తుడని అయితే మదనపల్లి ప్రాంతానికంటే తాళ్లపాక ప్రాంతంలో అయన పేరును ఇనుమడింప చేస్తే గొప్పగా ఉం టుందని ముస్లిం ఐక్యవేదిక అన్నమయ్య, కడప జిల్లాల అధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.భాష పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లి ప్రజల ఆకాంక్షను, మనోభావాలను గౌరవించి మదనపల్లి పేరుతోనే మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఐక్యవేదిక నాయకులు సమీరుద్దీన్, ఖాదర్ బాషా లు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల పట్ల యువత ముందుకు రావాలి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: సేవా కార్య క్రమాల్లో పట్ల యువత ముందుకు రావాలని మైనార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్ అన్నారు. కడప అమీన్ పీర్ దర్గా పదో పీఠాధిపతి అమీన్ పీర్ మాలిక్ జన్మ దినాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక ప్రభు త్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను ప్రభుత్వాసుపత్రి వైద్యులు మాలతి, ఆసీఫ్, సోనీ, శివాని చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపానాయకులు తాహీర్, జోహార్, మోహియోద్దీన్, సైపుల్లా తదితరులు పాల్గొన్నారు.

సలహాదారులా లేక స్వాహా దారులా..! తులసి రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర-వేంపల్లి: పన్నుల రూపంలో ప్రజల వద్ద నుండి ముక్కు పిండి వసూలు చేసిన డబ్బును సలహాదారుల పేరుతో ప్రభుత్వం పప్పులు, బెల్లంలా పంచి పెట్టడం ఏ మాత్రం భావ్యం కాదని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సలహాదారుల పేరుతో కొన్ని పదుల మందిని నియమించి ప్రభుత్వ సొమ్మును దుబారా చేస్తోందని మండిపడ్డారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పునరాలోచించి భవిష్యత్తులో సలహాదారులను నియమించవద్దని,ఇప్పటికే నియమించబడిన సలహాదారులను తొలగించాలని,సలహాదారులు కూడా స్వచ్ఛందంగా ఆ పదవుల నుండి తప్పుకొని ప్రభుత్వానికి ఉచితంగా సలహాలు ఇవ్వాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

మహాదాత బుద్దా వెంగల్ రెడ్డి :ఏపీచరిత్రలోనే కాదు,భారతదేశ చరిత్రలో, ప్రపంచ చరిత్రలోనే చెప్పుకోదగ్గ మహాదాత ఉయ్యాలవాడ బుద్దా వెంగల్ రెడ్డి అని తులసి రెడ్డి ప్రస్తుతించారు.

గుంటి ప్రసాద్ కు శ్రద్ధాంజలి : రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యులు గుంటి వెంకటేశ్వర ప్రసాద్ అనారోగ్యంతో స్వర్గస్తులు కావడం బాధాకరం.ఆయన పవిత్ర ఆత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలి. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తులసిరెడ్డి తెలియజేశారు.

చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప : చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని, కేవలం 18 నెలల స్వల్పకాలంలో 2 లక్షల 93 వేల కోట్ల రూపాయలు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ చేసిందని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.

హోరా హోరీగా సాగిన మదనపల్లె జిల్లా ఆకాంక్ష పోరు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె జిల్లా ఆకాంక్ష ను వ్యక్తం చేస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై బైటాయించి ప్లే కార్డులు నినాదాలతో నిరసన హెూరెత్తింది. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ భారీ ఎత్తున ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఏర్పాటు చేసిన కృతజ్ఞత ప్రదర్శన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకోగానే వారి రాకను అడ్డుకొంటూ రోడ్డుపై ప్లే కార్డులు బ్యానర్లుతో బైఠాయించి భారీ ఎత్తున నినాదాలు చేశారు.. ఈ నిరసన కార్యక్రమంలో బీఎస్పీ జెండాలు, ప్లే కార్డులు రెపరెప లాడాయి. అయితే జిల్లా కలెక్టరేట్ ఎదుట, కూటమి నాయకుల ర్యాలీకి సమాంతరంగా అన్నమయ్య జిల్లా వద్దు, మదనపల్లె పేరే ముద్దు అంటూ నినాదాలు హెూరెత్తాయి. ఈ కార్యక్రమం లో బీఎస్పీ పార్టీ నాయకులు బాలాజి శ్రీనాథ్ చంద్ర శివ లక్ష్మీపతి సోమశేఖర్ ప్రశాంత్ మహేష్ శశి కుమార్ రెడ్డి రెడ్డెప్ప మోహన తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కేలండరు రూపకల్పనలో అద్భుతం: చక్రపాణిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: విశాలాంధ్ర కేలండరు రూపకల్పన అద్భుతంగా ఉందని చైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి శ్లాఘించారు. స్థానిక చైతన్య ఉన్నత పాఠశాలలో బుధవారం విశాలాంధ్ర 2026 నూతన సంవత్సరం కేలండరును బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ కేలండరు ఎంతో అవసరమన్నారు. కేలండరులో రూపొందించిన ప్రాకృతిక అందాలు ఆనందాన్ని కలిగించే విధంగా ఉన్నాయని ప్రశంసించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో విలేకరి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి నేత స్వగృహంలో...

విశాలాంధ్ర దిన పత్రిక వాస్తవాలకు ప్రతిరూపమని టిడిపి నేత శివకృష్ణారెడ్డి కొనియాడారు. వేంపల్లిలోని టిడిపి సీనియర్ నేత ఎస్‌వి జయచంద్రారెడ్డి స్వగృహంలో బుధవారం విశాలాంధ్ర రూపొందించిన 2026 నూతన సంవత్సర కేలండరును ఆయన కుమారుడు టిడిపి యువనాయకుడు శివకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో విశాలాంధ్ర దినపత్రిక దిట్ట అన్నారు.కార్యక్రమంలో విలేకరి అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పని సరి: వైఎస్ మనోహర్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వాటర్‌మెన్ సుబ్రమణ్యం మరింత మంది పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ సుబ్రమణ్యం సేవలు ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారన్నారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ సుబ్రమణ్యం మరికొంత మంది సేవలు ప్రశంసనీయమన్నారు. సన్మాన గ్రహీత సుబ్రమణ్యం మాట్లాడుతూ వైఎస్ ప్రమీలమ్మ, వైఎస్ మనోహర్‌రెడ్డి దంపతుల సహకారంతో తాను మూడు దశాబ్దాల పాటు సేవలందించానన్నారు. పులివెందుల పట్టణ ప్రజలకు చేసిన సేవలు తనకు సంతృప్తినిచ్చాయన్నారు.

ఘనంగా మహావిష్ణువు కళ్యాణం

విశాలాంధ్ర - రామాపురం : మండలంలో బండపల్లి సమీపంలోని కంబారాయిని గుట్టపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత మహా విష? దేవాలయంలో బుధవారం శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. మహా విష్ణుకళ్యాణం కు మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మౌర్యా రెడ్డి. మండల టిడిపి అధ్యక్షులు సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, లక్కిరెడ్డిపల్లి మండలఅధ్యక్షులు మదనమోహన్ చెన్న కృష్ణారెడ్డి సహదేవ రెడ్డి రామకృష్ణ గౌడ్ రవిశంకర్ రెడ్డి, బయా రెడ్డి, రెడ్డి బాబు, గ్రామానికి చెందిన ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సేవకులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

పౌర హక్కుల చట్టంపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర- రామపురం: పౌర హక్కుల చట్టం అంటే ప్రజలందరికీ సమాన హక్కులేనని రామాపురం తాసిల్దార్ వెంకటేశులు తెలిపారు. మండలంలోని రాచపల్లి గ్రామం బీదవాండ్ల పల్లి హరిజనవాడలో బుధవారం పౌర హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటేశులు మాట్లాడుతూ కులము. మతము. జాతి. లింగం. వంటి ఆధారంగా వాటి వివక్షతను నిషేధించే చట్టం పైన అవగాహన కల్పించారు. భారతదేశంలో విధి ముఖ్యంగా అంటరానితనం ను రద్దుచేసి దానిని ఆచరించే వారికి శిక్ష విధించే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. మొదట అంటరానితనం నేరము. అంటరానితనం వల్ల ఉత్పన్నమయ్యే ఏదైనా వైకల్యాన్ని అమలు చేయడం చట్టం ప్రకారం అర్హమని నేరం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమర్థ్ ఖాన్. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గంపల వెంకటరమణ వీఆర్వో విగ్నేష్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరంగని కల్యాణం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో వెలసిన రంగనాథస్వామి ఆలయంలో బుధవారం స్వామి వారి కల్యాణం కమణీయంగా రమణీయంగా జరిగింది. ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, కమిటీ సభ్యులు పొట్టిపాటి మాధవాచారి, ఈవో రమణ, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మెడికల్ కాలేజీలపై అసత్య ప్రచారం మానుకోండి

విశాలాంధ్ర-పులివెందుల: మెడికల్ కాలేజీలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టరు వంగల శశిభూషణంరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 వైద్యకళాశాలలను కూటమి ప్రభుత్వం పిపిపి ద్వారా మరింత అభివృద్ధి చేయాలని చేపట్టిన ప్రభుత్వ నిర్ణయాన్ని వైసిపి అధినేత జగన్ ఆయన బ్యాచ్ వ్యతిరేకించడం మంచిదికాదన్నారు. పిపిపి విధానం ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం విజిఎఫ్ ద్వారా40శాతం, మరో 25శాతం నిర్వహణ ఖర్చులకు ఇస్తామని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా ప్రకటించారన్నారు. ఇప్పటికైనా జగన్ అండ్ బ్యాచ్ అసత్య ప్రచారాలు, విషప్రచారాలు చేయడం మానుకుంటే మంచిదని హితవు పలికారు. కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానుప్రకాష్, జాయింట్ సెక్రటరీ నవీన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, తిరుపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ వితరణ

విశాలాంధ్ర-తొండూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం రైటింగ్ ప్యాడ్స్ వితరణ అందజేశారు. బుద్దా వెంగళరెడ్డి వర్ధంతిని పురస్కరించుకున దీనబంధు సేవా సమితి అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. రైటింగ్స్ ప్యాడ్స్‌కే కాకుండా ఈ ఏడాది పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి రూ.10 వేలు నగదు బహుమతులన అందజేస్తానని హామీనిచ్చారు. ఈ విషయాన్ని ఆయన విద్యార్థుల సమక్షంలో ప్రకటించారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఆశించిన ఫలితాలు సాధించాలని ఎంఈవో శివప్రసాద్ అన్నారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తోడ్పాటందించిన జనార్ధన్‌రెడ్డి సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రంగనికి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారికి బుధవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని ఆయన ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ప్రజలు సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు రామగోపాల్‌రెడ్డి తెలిపారు.

పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టొద్దు

– వైసిపి నాయకులకు టిడిపి నేత హెచ్చరిక

విశాలాంధ్ర-వేంపల్లి: పచ్చటి పల్లెల్లో చిచ్చు పెట్టొద్దని వైసీపీ నాయకులను టిడిపి నేత రఘునాథరెడ్డి హెచ్చరించారు. వేంపల్లె మండలంలోని అమ్మగారిపల్లెలో బుధవారం చేపట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ లబ్ధి కోసం ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో విద్వేషాలు పెంచవద్దని వైసీపీ నాయకులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. నిరసనల పేరుతో ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లారని వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా కల్పితమని, గ్రామంలో ఎవరూ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లలేదని, ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. పల్లె ప్రజలు కేవలం సంక్షేమాన్ని, అభివృద్ధిని మాత్రమే కోరుకుంటున్నారని రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయం

విశాలాంధ్ర-సింహాద్రిపురం :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి లోమడ మురళీమోహన్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గురజాలలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఇంట ఆయురారోగ్యాలు సిరిసంపదలతో వర్ధిల్లాలి అన్నారు టిడిపి ప్రభుత్వం ప్రజల సంక్షేమ పథకాలను ఇచ్చిన హామీలు ఒక్కొటిగా నెరవేర్చుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన కిట్టన్న

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: మండలంలోని సంపతి కోట గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ కిట్టన్న లబ్దిదారులకు పింఛన్ పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ జరుగుతోందని అన్నాడు. పింఛన్ల పంపిణీ ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ జరుగుతోందని అన్నాడు. దీంతో ఒక్కరోజు ముందే ప్రజలకు గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది. ఒక్కరోజులోనే పూర్తిస్థాయిలో పంపిణీ జరుగుతోందని సంతోషం వ్యక్తం చేశాడు.

నారా చంద్రబాబు నాయుడు రుణంతీరింది

విశాలాంధ్ర-వాల్మీకిపురం: ఎన్నో ఏళ్ల చిరకాల స్వప్నమైన మదనపల్లె జిల్లా కళను నెరవేర్చిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని స్థానిక మార్కెట్కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళి అన్నారు. బుధవారు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మండలపార్టీ అధ్యక్షుడు దాముురెడ్డి, మాలమహానాడు నాయకులతో కలిసి ఆయన కేకును కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రాజేంద్రచారి, గాంధీపేట రెడ్డి, మాలమహానాడు నాయకులు శివయ్య, వీరభద్ర, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌ల పంపిణీని పరిశీలించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-కొండాపురం: ఎన్టీఆర్ భరోసా పింఛన్ ల పంపిణీ కార్యక్రమం 1వ తేదీ కన్నా ఒక రోజు ముందుగానే 31వ తేదిన పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో బుధవారం పింఛన్‌ల పంపిణీ ప్రారంభం చేశారు. పంపిణీ కార్యక్రమంను ఎంపీడీఓ నాగప్రసాద్ గండ్లూరు గ్రామంలో పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందచేయడంతో పాటు లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్ల డబ్బులు సక్ర మంగా అందచేస్తున్నారా, ఇంటి వద్దకు వచ్చి అందచేస్తున్నారా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారి ఆంజనేయులు, సచివాలయం సిబ్బంది అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది కూడా మంచి ఫలితాలు సాధిస్తాం: ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి



విశాలాంధ్ర-పులివెందుల: గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది కూడా మంచి ఫలితాలు సాధిస్తామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. పులివెందుల పట్టణంలోని ఆయన స్వగృహంలో బుధవారం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఏడాది కూడా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు రాకూడదని కోరుకుంటున్నానని ఒకవేళ వచ్చినా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతంగా ఎదుర్కొంటారన్నారు. ఈ ఏడాది కూడా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు రామ గోపాల్ రెడ్డి వెల్లడించారు.

దివ్యాంగులకు దుప్పట్ల వితరణ



విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో సోమవారం దివ్యాంగులకు దుప్పట్లను వితరణ అందించారు. పులివెందుల పట్టణం క్రిస్టియన్‌లైనుకు చెందిన దివ్యాంగుడు చిట్వేలి ప్రసాద్ తన కుమారుడు సురేష్ 31వ జన్మదినం పురస్కరించుకుని సుమారు 30 మంది దివ్యాంగులకు దుప్పట్లను అందించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, మెడికల్ కాలేజీ ఉద్యోగి సురేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రేపటి నుండి పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-ఎఱ్ఱగుంట్ల : జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలో రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో రేపటినుండి (2వ తేదీ) రైతుల పొలాలకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ శోభన్‌బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం రెవెన్యూ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండవ తేదీ ఉదయం 10 నుండి 1:00 గంట వరకు పెద్దన పాడు గ్రామ సచివాలయం, రెండు నుండి నాలుగు వరకు కోడూరు గ్రామపం చాయతీ కార్యాలయంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. అలాగే 3 నఉదయం చిలమకూరు గ్రామ సచివాలయం 1 లో సాయంత్రం టి సుంకేసుల శివాలయంలో 5 న రెండు నుండి నాలుగు వరకు నిడి జువ్వి సచివాలయం, 6 న కలమల్ల సచివాలయం, సాయంత్రం వలస పల్లె సచివాలయం, 7న చిన్న దండ్లూరు సచివాలయం, సాయంత్రం గోపులాపురం అక్కడి గోపాల స్వామి దేవస్థానం, 8 న ఉదయం ఇల్లూరు సచివాలయం, సాయంత్రం మాలేపాడు అక్కడి ప్రాథమిక చికిత్స కేంద్రం, 9 న ఉదయం హనుమన గుత్తి అక్కడి ఆర్‌బికే కేంద్రం, సాయంత్రం కేజీవి పల్లి అక్కడి మండల ప్రాథమిక పాఠశాలలో రైతులకు తమ పొలాలకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తహసిల్దారు తెలియజేశారు.

కడప జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలో విలీనంపై రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను ఘనంగా శాలవలతో సత్కరించి గజమాలు వేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటంలో బుధవారం టిడిపి మాజీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను తమ కార్యాలయంలో ఘనంగా సత్కరించామని ప్రజల మనోభావాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించడంలో జిల్లా కలెక్టర్ సేవలు అద్భుతం అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రెండు మండలాల ప్రజలు చేసిన దీక్షలు పోరాటాలు ప్రత్యక్షంగా రిలే నిరాహార దీక్షలో మనకు సంపూర్ణ మద్దతు తెలిపి మన రెండు మండలాల సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేశాడని జ్యోతి, ఖాదర్ బంగ్లా, పెన్నా నది వంతెన పై నిర్మాణం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మండల ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, మాజీ మార్కెట్ చైర్మన్, సయ్యద్, జవహర్ భాష నిత్య పూజ కోన చైర్మన్ టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి రాజేంద్రప్రసాద్ సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఖాజా పీర్, సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి జి సిద్దయ్య,తదితర మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.

గోకులం షెడ్డు ప్రారంభించిన పిడి

విశాలాంధ్ర-సిద్ధవటం : ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన గోకులం షెడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని రైతులకు ఉపాధి హామీ పీడీ ఆదిశేషా రెడ్డి తెలిపారు మండలంలోని జ్యోతి గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద 2 లక్షల రూ. వ్యవధితో రైతు రామ్మూర్తి రెడ్డి నిర్మాణ పనులు చేపట్టిన గోకులం షెడ్డును బుధవారం ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 గోకులం షెడ్లు సిద్ధవటం మండలానికి మంజూరయ్యాయిని 17 మంది రైతులు నిర్మాణ పనులు చేపడుతున్నారని మంజూరైన 17 రోజుల లోపల రైతు రామ్మూర్తి రెడ్డి నిర్మాణ పనులు పూర్తి చేయడంతో రైతు ను అభినందించారు జనవరి నెల లోపల అన్ని గోకుల షెడ్లు నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే మంజూరైన గోకులాలు రద్దు చేస్తామని తెలిపారు. టిడిపి మండల మాజీ అధ్యక్షులు జ్యోతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వం నడుస్తుందని రైతులకు గోకులాలు ఎంతగానో ఉపయోగపడతాయని రైతు రామ్మూర్తి రెడ్డి గోకులం షెడ్డు మంజూరైన కొద్దిరోజుల్లోనే పూర్తి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి జుబేదా, ఏపీడి, ఆజాద్ భాష, ఏపీవో నరసింహులు, ఉపాధి హామీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

చీకటి నుండి వెలుగులోకి కొండపేట బ్రిడ్జి: స్పందించిన సర్పంచులు

విశాలాంధ్ర-చెన్నూరు : ఎన్నో సంవత్సరాలుగా కొండపేట చెన్నూరు మధ్య ఉన్న బ్రిడ్జి పైన చీకటి కొమ్ముకొని ఉందని ప్రజలు ఎన్నో ఏళ్లుగా మొరపెట్టుకున్న ఏదో నామమాత్రంగా లైట్లు వేసిన అవి ఉండకపోవడంతో ఇప్పుడు కొండపేట సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, చెన్నూరు సర్పంచ్ కళ్యాణ్ లు ఇద్దరు కలిసి బ్రిడ్జిపై వెలుగులు నింపేందుకు లైట్లను వేస్తున్నారు. మొత్తం 15 లైట్ల వరకు వేస్తున్నామని ఇంక చీకటి ఎప్పుడూ ఉండదని ఏ లైట్లు పోయిన వెంటనే మరమ్మతులు చేసేందుకు పంచాయతీ అధికారులు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఏది ఏమైనా కొండపేట బ్రిడ్జి కి వెలుగులు రావడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వేకువజామునే వాకింగ్కు పోయేవారికి, ఇటు రాత్రి సమయాలలో కొండ పేటకు వెళ్లేందుకు ప్రజలు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని అక్కడ ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ఇరు పంచాయతీలు ఒక ఒప్పందానికి వచ్చి వెలుగులు నింపడం హర్షించదగ్గ విషయమేనని కొండపేట ప్రజలు పెద్ద చెన్నూరు ప్రజలు చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి, నీలం శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ అధికారులు అశ్వత్థామయ్యా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఏఓ త్రినాథ్ సత్యంకి జిల్లా పోలీస్ శాఖ 'ఆత్మీయ వీడ్కోలు'

విశాలాంధ్ర - రాయచోటి : 1989లో చిత్తూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా మొదలైన శ్రీ జె.త్రినాథ్ సత్యం ప్రస్థానం, నేడు అన్నమయ్య జిల్లా ఏఏఓ (అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్) హోదాలో పదవీ విరమణ అత్యంత గౌరవప్రదంగా ముగిసింది. బుధవారం రాయచోటిలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వేదికైంది.జి ల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో జరిగిన ఈ వీడ్కోలు సభ కేవలం ఒక అధికారిక కార్యక్రమంలా కాకుండా, ఒక కుటుంబ వేడుకలా సాగింది. సత్యం సేవలను గుర్తుచేసుకున్న ఎస్పీ ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. సన్మానం అనంతరం సత్యం మాట్లాడుతూ తన ఎదుగుదలకు కుటుంబ క్షేమానికి పోలీస్ శాఖే వెన్నెముక. ఈ రోజు ఎస్పీ స్వయంగా నన్ను ఇంతలా గౌరవించడం తన జీవితంలో మర్చిపోలేని అదృష్టం" మా సిబ్బంది సహకారంతోనే నేను విజయం సాధించానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి పలువురు సీఐ లు, ఆర్.ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు లు, డి.పి.ఓ సిబ్బంది మరియు మహిళా పోలీసులు పాల్గొని సత్యంకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఒక నిబద్ధత గల అధికారికి దక్కిన ఈ గౌరవం, అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలోని ప్రతి ఉద్యోగికి గర్వకారణంగా నిలిచింది.

రాయచోటి జిల్లా కేంద్రం మార్పుపై..

శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

అన్నమయ్య జిల్లా విచ్ఛిన్నం చేయడం రాజకీయ కుట్రలపై భగ్గుమన్న ప్రజలు - ఉద్యమ జ్వాలలతో దద్దరిల్లిన రాయచోటి - ఉప్పెనలా తరలివచ్చిన జనం

విశాలాంధ్ర- రాయచోటి : రాయచోటి జిల్లా కేంద్రాన్ని రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాయచోటి ప్రాంత ప్రజలు ఉవ్వెత్తున ఎగసిపడ్డారు. జిల్లా కేంద్రాన్ని కాపాడుకోవాలన్న సంకల్పంతో వేలాదిగా ప్రజలు రోడ్లపైకి వచ్చి, రాయచోటిని ఉద్యమ కేంద్రముగా మార్చేశారు. ప్రజాగర్జనతో పట్టణం మారుమోగింది. జిల్లా కేంద్ర తొలగింపు నిర్ణయాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీ సంచలనం సృష్టించింది. రాయచోటి పట్టణం ఎస్.ఎన్. కాలనీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి చెక్‌పోస్ట్ శివాలయం, బంగ్లా వరకు సాగిన ఈ భారీ ర్యాలీలో జనసంద్రం వెల్లువెత్తింది.ఈ ఉద్యమానికి స్వచ్ఛందంగా ప్రజలు తరలిరావడం గమనార్హం. యువత, విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు, వైఎస్ఆర్ సీపీ శ్రేణులు భుజాలు కలిపి జిల్లా కేంద్ర రద్దు నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. రాయచోటి జిల్లా కేంద్రం మా హక్కు - దాన్ని లాక్కోనివ్వం" అంటూ నినాదాలతో పట్టణం దద్దరిల్లింది. ప్రభుత్వ నిర్ణయం ప్రజా ఆకాంక్షలకు విరుద్ధమని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి, ఎస్ ఈ సి సభ్యులు ఆవుల విష?వర్ధన్ రెడ్డి, అఖిల భారత పంచాయితీ పరిషత్ సెక్రటరీ చిదంబర్ రెడ్డి, పార్లమెంటరీ రాష్ట్ర కార్యదర్శులు గొర్ల ఉపేంద్రారెడ్డి, పోలు సుబారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుధర్శన్ రెడ్డి, రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ,జిల్లా సాధన సమితి గౌరవాధ్యక్షుడు డా బయారెడ్డి, అధ్యక్షుడు నాగిరెడ్డి, సభ్యులు వి ఆర్ రెడ్డి, మండల కన్వీనర్లు మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి (గాలివీడు), గోవర్ధన్ రెడ్డి (చిన్నమండెం), నవాజ్ (మున్సిపాలిటీ), ఉదయ్ కుమార్ రెడ్డి (సంబేపల్లె), గడికోట జనార్దన్ రెడ్డి (రామాపురం) , మాజీ ఎంపిపి లు అంపాబత్తిన రెడ్డెయ్య , మోటకట్ల బరుగు రెడ్డెన్న, రాయచోటి మున్సిపల్ వైస్ చైర్మన్ లు దశరథ రామిరెడ్డి, ఫయాజుర్ రెహమాన్, రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి సిద్దారెడ్డి, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేపారి మహమ్మద్ ఖాన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, ట్రైకార్ మాజీ చైర్మన్ గుండా సురేంద్ర, సీనియర్ నాయకులు ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, ఎస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి చుక్కా అంజనప్ప, జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్, కౌన్సిలర్లు, ఎంపిటిసి లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్త లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆర్‌డిఓ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పీలేరు : పీలేరులో ఆర్‌డిఓ కార్యాలయన్ని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అట్టహాసంగా బుధవారం ప్రారంభించారు.ఎస్.జి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆర్‌డిఓ కార్యాలయంగా ప్రభుత్వం ఎంపికచేసింది. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి టీడీపీ నాయకులు, కూటమి నాయకులు రెవిన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు ఘనస్వాగతం పలికారు. ఆర్డీఓగా ఎ.శ్రీనివాస్ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అధికారం లేకముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా, పీలేరు కలికిరి పట్టణాల్లో జరిగిన బహిరంగ సభ, మినీ మహానాడులో చంద్రబాబు నాయుడు మదనపల్లి జిల్లా, పీలేరు రెవిన్యూ డివిజన్ చేస్తామని బహిరంగంగా ప్రకటించి మాట ఇవ్వడం, వాటిని నిలబెట్టుకోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. మదనపల్లెను అన్నమయ్య జిల్లాగా పేరు పెట్టడం హర్షించదగ్గ విషయమని, అన్నమయ్య ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని కలియుగ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడని పేర్కొన్నారు. మేము ఏ ప్రాంత ప్రజలకు వ్యతిరేకం కాదని ప్రజల సౌకర్యార్థం కోసం కోరడం, ప్రజల సహకార పోరాటంతో ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమం భావితరాల భవిష్యత్తు కోసం సాధించుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీలేరు తహసిల్దార్ శివకుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు బ్రహ్మరథం పట్టిన నియోజక వర్గాల ప్రజలు

విశాలాంధ్ర- పీలేరు : నూతన జిల్లా ఏర్పాటు ప్రభుత్వం ప్రకటించడంతో మదనపల్లి జిల్లా వాసుల అభిప్రాయం మేరకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రాకతో మదనపల్లి మార్మోగింది. మదనపల్లి జిల్లా కోసం అహర్నిశలు పోరాటం సలిపి, అనుబంధ సంఘాల్ని ఏకం చేసి, తన వాణి, బాణిని ముక్తకంఠంతో తెలుగు ప్రజల హృదయాల్లో నే కాకుండా యావత్ తెలుగు రాష్ట్రాల్లో సంచలం సృష్టించి, ప్రజల్లోకి తీసుకువెళ్లి మదనపల్లి జిల్లా కోసం సాయ శక్తుల తమ వంతు కృషిచేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు మదనపల్లి పట్టణంలో అంగరంగ వైభవంగా చేపట్టిన ర్యాలీ, కార్యక్రమంలో ఘన స్వాగతం లభించింది. మదనపల్లి పట్టణంలోని మిషన్ కాంపౌండ్ నుండి బెంగళూరు బస్టాండ్ వరకు భారీగా జనవాసంతో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్, రాజంపేట పార్లమెంటు నియోజవర్గ ప్రధాన కార్యదర్శి పటాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు సుపరిపాలన అందించడం, కోసం ప్రజాభిప్రాయం, కోరిక మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ను ఒప్పించి, మెప్పించి తను నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే విధంగా తను చేసిన పోరాటానికి నేటికి న్యాయం జరిగిందని తన అభిప్రాయం వ్యక్తం చేసి ప్రజల హృదయాలను గెలిచామని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి చరిత్ర తిరగరాసి, ప్రజా ప్రయోజనాలు, వారి అభివృద్ధి కోసం నల్లారి కుటుంబం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని ప్రజల ఆకాంక్ష మేరకు వారికి ఎప్పుడు నల్లారి కుటుంబ అండ దండలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

పండగ వాతావరణంలో పించన్ల పంపిణీ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పీలేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ఒకరోజు ముందుగానే పండగ వాతావర ణంలా పంపిణీ చేయడం, లబ్ధిదారుల కళ్ళల్లో అంతులేని ఆనందం చూడటం, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి పార్టీ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.అన్నమయ్య జిల్లా కలికిరి పట్టణం బీడీ కాలనీలో ఉదయం ఆరు గంటల నుండి సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బంది తోపాటు "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. నేడు ఒకటవ తేదీన నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో ఒకరోజు ముందే లబ్ధిదారులకు కానుకగా పింఛను అందజేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం మన రాష్ట్రంలో అమలు చేయడం, వృద్ధులు, వితంతువులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. సాయంత్రం లోగా లబ్ధిదారులకు పింఛను పంపిణీ పూర్తిచేయాలని అందుబాటులో లేని లబ్ధిదారులకు రెండవ తేదీ పూర్తిగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు నల్లారి చంద్రకుమార్ రెడ్డి, కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, కూటమి నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం: ఎంపవో

విశాలాంధ్ర-కడప : పాత కడప నందు రైతులకు రైతు యాప్‌ను లింక్ ద్వారా ఇన్‌స్టాల్ చేసుకొని రైతు యొక్క ఆధార్ నెంబర్ తో నమోదు చేసుకోమని చెప్పడం జరిగింది. ఈవిధంగా రైతు యాప్‌ను రిజిస్టర్ చేసుకో వడం వలన యాప్‌లో రైతు యొక్క పంట నమోదు,పంట నష్టం వివరాలు,ప్రభుత్వ ప్రయోజ నములు, వ్యవసాయ నోటిఫికేషన్స్, చీడపీడల సమాచా రము ,మార్కెట్ పంట ధరలు,ముఖ్యమైన అధికారుల వివరాలు ఈ యాప్‌లో ఉండటం వలన రైతులు అందరూ ఈ రైతు యాప్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ద్వారా ఇన్స్టాల్ చేసుకోవలసిందిగా మండల వ్యవసాయ అధికారి ఎస్వీ.సురేష్ కుమార్ రెడ్డి తెలియిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సరిత, ఎంపిఇఓ కవిత, ఆత్మ ఎటిఎం రాధికా బాయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో కేక్‌ల ధరలు

విశాలాంధ్ర-సిద్ధవటం : భాకరాపేట పద్మా స్వీట్ బేకరీ నందు సరసమైన ధరలకే కేకులు లభిస్తాయని బేకరీ యజమాని సెల్వం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి భాకరాపేట బస్టాండ్ కూడలి నందు ప్రజలకు అందుబాటులో నచ్చిన ధరలకే నూతన సంవత్సర కేకులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకా శాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చక్రవరం రవీంద్రనాథ్ పదవీ విరమణ

విశాలాంధ్ర -మైదుకూరు : విద్యారంగంలో అనేక సంవత్సరాలు పని చేసి ఎందరో విద్యార్థులను ప్రయోజ కులుగా తీర్చి దిద్ది ఆదర్శ ఉపాధ్యా యుడుగా, మార్గదర్శిగా, ఉపా ధ్యాయ నాయకుడుగా, నైతిక విలువలు పెంపొందించిన మహనీయుడు చక్రవరం. రవీంద్రనాథ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతకుంట లో ప్రధానోపాధ్యా యులుగా పని చేస్తూ పదవీ విరమణ సందర్భంగా పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పీలేరు : ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యా యుల సంఘం క్యాలెండర్ మరియు డైరీని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వారి క్యాంపు ఆఫీస్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి ప్రధానోపాధ్యాయులు దిశా నిర్దేశకులని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్ని సౌకర్యాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తర్వాత రాష్ట్ర కౌన్సిలర్ తాటిపర్తి గంగాధర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సక్రమంగా ప్రభుత్వ అందిస్తున్నటువంటి అన్ని సౌకర్యాలను కల్పించడంలోనూ మరియు చక్కని విద్యా బోధన జరగడంలోనూ తమ సహాయ సహకారాలు అందిస్తున్నామని అలాగే ప్రభు త్వంతో మాట్లాడి ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించడానికి తద్వారా జెల్, డీవైఈఓ, డీఈఓ, డైట్ ప్రిన్సిపల్స్ మొదలగు వాటికి ప్రమోషన్లు పొందడానికి మార్గము సుగమం కావడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆర్థిక కార్యదర్శి వై.వి.రమణ పీలేరు డివిజన్ అధ్యక్షులు సురేంద్ర, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, రెడ్డప్పలు పాల్గొన్నారు.

కడపలో ఫిట్‌నెస్ అరేనా జిమ్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని అప్సర సర్కిల్ సమీపంలో, వివిఎస్ కాంప్లెక్స్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన 'ఫిట్‌నెస్ అరేనా' ప్రీమియం యూనిసెక్స్ ఏసీ జిమ్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రిబ్బన్ కట్ చేసి జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి యువత శారీరక దృఢత్వంపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి వ్యాయామం చాలా అవసరమని పేర్కొన్నారు. అధునాతన సౌకర్యాలతో జిమ్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఇంతియాజ్ ఖాన్ పఠాన్ ని అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి :మేయర్ పాక సురేష్, కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని కడప నగరపాలక సంస్థ మేయర్ పాక సురేష్ కుమార్, కమిషనర్ మనోజ్ రెడ్డి అన్నారు. బుధవారం కడప నగరపాలక సంస్థ వీసీ హాల్ నందు ఇంజినీరింగ్ విభాగం నందు పనిచేయుచున్న రెగ్యులర్ అటెండర్ సీతమ్మ రిటైర్డ్ మెంట్ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, ఈ ఈ ధనలక్ష్మి ఈ వన్ శివ, సూపరిడెంట్ రవి బాబు ల ఆధ్వర్యం లో నిర్వహించిన సన్మాన కార్యక్రమం లో కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, కమిషనర్ మనోజ్ రెడ్డ , అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, సీతమ్మ ని పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జిలు సుబ్బరాయుడు, అజ్మతుల్లా, ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్ , సెక్రెటరీ నరసారెడ్డి , మేయర్ సిసి విశ్వనాథ రెడ్డి ఇంజనీరింగ్ విభాగం అధికారులు , నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రైమ్ హాస్పిటల్లో ఉచిత ఆర్థో పెడిక్ వైద్య శిబిరం..

కన్సల్టేషన్ ఫీజు పూర్తిగా ఉచితం...

కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ మహేష్ బృంగి..



విశాలాంధ్ర-కడప : కడప నగరంలోని ఎర్రముక్కపల్లి జార్జిరెడ్డి వీధిలో స్టేట్ బ్యాంక్ పక్క సందులోని ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత ఆర్థో పెడిక్ వైద్య శిబిరం జరుగుతుందని కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ మహేష్ బృంగి ఆధ్వర్యంలో జనవరి 2వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మాత్రమే జరుగుతుందని పేర్కొన్నారు.వారు బుధవారం విశాలాంధ్ర తో మాట్లాడుతూ కన్సల్టేషన్ ఫీజు పూర్తిగా ఉచితం అన్నారు. ఉచిత ఓపిడిఓ పి కన్సల్టేషన్, బిఎండి పరీక్ష(ఎముకల బలం పరీక్ష) పరీక్ష, ఉచిత నరాల పరీక్ష, ఎక్స్- రే ,ఉచిత రక్త పరీక్షలు, సీఆర్పీ ఆర్ ఏ కీళ్లవాతం పరీక్షలు ఉచితమన్నారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరము నందు మీ పేరు నమోదు చేసుకొనుటకు 9398008129,9544372134 నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు.

హుండీని పగలగొట్టి చోరీ



విశాలాంధ్ర-గాలివీడు:మండలంలోని నూలివీడు పంచాయతీ బోడసానివాండ్లపల్లెలోని రామాలయంలో మంగళవారం రాత్రి దొంగలు హుండీని ఎత్తుకెళ్లి పగలగొట్టిన ఘటన చోటుచేసుకుంది.ఇటీవల నాలుగు నెలల క్రితమే నూతనంగా నిర్మించిన ఈ రామాలయానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనానికి వచ్చేవారు.ఈ క్రమంలో హుండీలో భక్తులు భారీగా కానుకలు వేసినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ విషయాన్ని గమనించిన దొంగలు ఎవరూ లేని రాత్రి సమయంలో దేవాలయం నుంచి హుండీని తీసుకెళ్లి, సమీపంలోని పొలంలో పగలగొట్టి అందులోని నగదు తీసుకువెళ్లినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పగలగొట్టిన హుండీని పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీకాంత్ రెడ్డిని ప్రజలు ఎప్పుడో ఛీ కొట్టారు :మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మల్లికార్జున

విశాలాంధ్ర-గాలివీడు:నియోజకవర్గ ప్రజలు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని ఎప్పుడో ఛీ కొట్టారని, రాజకీయ ఉనికిని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఆయన జిల్లా కేంద్రం అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సి. మల్లికార్జున ఆరోపించారు.బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, రాయచోటిలో జిల్లా కేంద్రం సాధన పేరుతో నిర్వహించిన ఆత్మఘోష ర్యాలీలో శ్రీకాంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా హాస్యాస్పదమన్నారు. అభివృద్ధిలో ఎలాంటి రాజీ లేకుండా రాయచోటిలో మెడికల్ కాలేజీ,పీజీ సెంటర్లు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇకనైనా శ్రీకాంత్ రెడ్డి అవాస్తవ ఆరోపణలు మాని,అభివృద్ధికికృషిచేస్తున్న మంత్రిరాంప్రసాద్‌రెడ్డికిసహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అవులకుంట శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫారసులు వరకు ప్రతినెల 30వ తేదీన ఎస్సీ ఎస్టీ ఆవాసాలలో పౌర హక్కుల దినోత్సవం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ వర్గాలు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని జిల్లా నిఘా కమిటీ సభ్యులు రాజశేఖర్ ఆకాంక్షించారు. బుధవారం బిపి నాగిరెడ్డిపల్లి ఎస్టీ కాలనీలో సర్పంచ్ చెంచర్లపల్లి రెడ్డయ్య అధ్యక్షతన అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ క్రాంతి కుమార్, మండల అభివృద్ధి అధికారి రెడ్డయ్య మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శోభ జిల్లా నిఘా కమిటీ సభ్యులు రాజశేఖర్, సర్పంచ్ చంచర్లపల్లి రెడ్డయ్య, కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ, గ్రామ రెవెన్యూ అధికారి భార్గవ్, పంచాయతీ కార్యదర్శి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మట్టి ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంటలు మంచి దిగుబడి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : భూమిలో మట్టి ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంటలు మంచి దిగుబడి ఇస్తాయని ఎల్ టి ఎల్ ల్యాబ్ వ్యవసాయ అధికారి ఆచారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో మట్టి నమూనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 8,9,10, తరగతి విద్యార్థులకు మట్టిలోని సాంద్రత పంట మార్పులు వివరాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ మండల వ్యవసాయ అధికారి రాజకుమారి ఎస్ ఎల్ టి ల్యాబ్ ఏఈవో చాంద్ బాషా అంజనమ్మ కిరణ్ కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిమూర్తుల సారధ్యంలో దేశంతో పాటు రాష్ట్రంలో సుపరిపాలన

మెగా జనసేన క్యాలెండర్ ఆవిష్కరణలో రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలు మెచ్చే విధంగా సువరిపాలన అందిస్తున్నారని జనసేన పార్టీ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కొనియాడారు. 2026 నూతన సంవత్సరం సందరాన్నీ పురస్కరించుకొని జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు మాజీ జనసేన సేవాదళ్ జిల్లా కోఆర్డినేటర్ పంద్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మెగా జనసేన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్, జనసేన జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు తుంగ రమణయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, హాజరై నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబాడీ అసోసియేషన్ అధ్యక్షులు గురు శేఖర్, రామాంజనేయులు, పోకల వెంకటయ్య, మహమ్మద్ రఫీ, జనసేన నాయకులు నవీన్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, వంశీకృష్ణ, నాగరాజు నరసింహ, శ్రీనివాసులు, ఈశ్వర్, రవిశంకర్, రాహుల్, జోగి రాజేష్, సాయి, బ్రహ్మం నాయక్, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్, గోపాల్ నాయక్, గంగాధర్, గోస్, వెంకటేష్, జిటి కుమార్, పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

టీఎన్టీయూసి కడప పార్లమెంట్ అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దిన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని 33వ వార్డులో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పారిశుద్ధ కార్మికులకు వారి ఇంటికి కావలసినటు వంటి పండుగ సరుకులను టీఎన్టీయూసి కడప పార్లమెంట్ అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దిన్ అందజేశారు. ఈ సందర్భంగా చింతకుంట కుతుబుద్దీన్, 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివ జ్యోతి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం వారి అవసరాల కోసం ఎప్పుడు మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 33 వార్డ్ టీడీపీ నాయకులు సావిత్రి, హుస్సేన్ సాహెబ్, ఖాదర్ వలీ, నీలాపురం భాష, దావూద్, జహీర్, తేజ, అలీ, మహబూబ్ హుస్సేన్ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

మన కడప ఘన గడప గేయరాగ మాలిక ఎస్పీకి అందజేసిన గవెరె

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లా పోలీస్ అధికారి సెల్ కె.విశ్వనాథ్ ను గౌరవంగా కలిసి సగౌరవంగా సత్కరించి స్వయంగా రచించి గానం చేసిన మన కడప ఘన గడప గేయ రాగ మాలిక ప్రతిని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పర్యావరణ మిత్ర రచయిత, ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, ఇన్ టాక్ లైఫ్ మెంబర్, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్, మన ప్రజా సేవాసమితి గౌరవ అధ్యక్షులు లెక్కల వారి పల్లె ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారి ఎస్ ఎన్ విశ్వనాథ్ రచయిత వెంకటేశ్వర రెడ్డి పదివేల ప్రతులను ముద్రించుటకు సహకారం అందించిన పోతిరెడ్డి మురళీనాథరెడ్డి, దొంతిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, గుండ్ర వెంకటసుబ్బారెడ్డిలను అభినందించారు.

బలహీనమైతే గ్రామీణ పేదల భవిష్యత్తు ప్రశ్నార్థకం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం

ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆవేదన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గ్రామీణ పేద ప్రజల జీవనాధారాలను దెబ్బ తీసేలా నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలు అమలవుతున్నాయని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వ నిర?యాలు శాపంగా మారాయని ఆయన మండిపడ్డారు. గ్రామీణ పేదల జీవితానికి భరోసాగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం కేవలం సంక్షేమ పథకం కాదని, పని చేయాలనుకునే ప్రతి గ్రామీణ కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు తీసుకువచ్చిన హక్కు ఆధారిత చట్టమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చి, రానున్న కాలంలో పేద గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇరాన్ భాష డిమాండ్ చేశారు. పేదల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

వైభవంగా ముందస్తు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని సిద్ధారెడ్డి గారిపల్లె, కమ్మగుట్టపల్లి, పెద్దపల్లె,గుంతరాచపల్లె, వానరాచపల్లె,పొలిమేరపల్లె, చిన్నగొల్లపల్లె, నడిమతురకపల్లె, బుర్రలదిన్నెపల్లె,గ్రామాలలో పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ లను తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు,ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల సీనియర్ టిడిపి నాయకులతో కలిసి పెన్షన్ లను పంపిణీ చేశారు. అదేవిదంగా 7 కొత్త పెన్షన్ లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి యూసుఫ్, నాగసుబ్బయ్య ఇస్మాయిల్ ఫయాజ్ రాజ, శ్రీనివాస్ రెడ్డి, రెడ్డిచర్ల సిద్దయ్య,టిడిపి నాయకులు జనసేన నాయకులు, కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు

మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎన్జీవో సంఘ అధ్యక్షుడు సాంబశివారెడ్డి

విశాలాంధ్ర- అట్లూరు: నూతన సంవత్సరం సరికొత్త ఆనందాలను, అంతులేని ఐశ్వర్యాలను, సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామని అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిళ్ళ . నందగోపాల్ రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బోవిళ్ళ .అమర్‌నాథ్ రెడ్డి, మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు పొన్నవోలు.సాంబశివారెడ్డి లు తెలిపారు. బుధవారం వారు అట్లూరు మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు వేర్వేరు ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు. యువత నూతన సంవత్సర సంబరాల్లో సంయమనం పాటించాలని, వేగంగా బైకు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని నందగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సాంబశివారెడ్డి లు సూచించారు.

పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుంది ఎమ్మెల్యే కిషోర్

విధాలాంధ్ర-గుర్రంకొండ : సుపరిపాలన" పేరుతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకురావడం సంక్షిప్తంగా సుపరిపాలన అందించడంలో క్షేత్రస్థాయిలో భాగస్వాములైన క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జ్ లకు నియామక పత్రాలు అందించడం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 36 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.గుర్రంకొండ పంచాయతీలో ఎక్స్ సర్పంచ్ షేక్ నౌషాద్ అహ్మద్ ఎక్స్ ఎంపీటీసీ షేక్ ఎజాస్ అహ్మద్ మరియు యూనిట్ ఇంచార్జ్ లు ఎస్ జెడ్ అభిదీన్, షైక్ మౌలాలి, షైక్ జమీర్ అహ్మద్, వారికీ మన ప్రియా తమ నేత పీలేరు నియోజకవర్గం నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వారికి సన్మానించారు. కార్యక్రమంలో ఎల్లుట్ల మురళి నాయన జగదీష్ పాల్గొన్నారు

సూపర్ సిక్స్ పథకాలతో ప్రతిఇంటికి సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి

14వ వార్డులో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర- మదనపల్లె : సూపర్ సిక్స్ పథకాలతో ప్రతిఇంట సంక్షేమం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.14 వార్డులో స్థానిక టిడిపి నాయకులు,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో లబ్దిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై పెన్షన్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముక్తియార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో షేక్ వెలేలర్ కార్పొరేషన్ చైర్మన్ వి.ఎస్ ముక్తియార్ పాల్గొని లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 2000 వేల నుండి 3000 రూపాయలు పెన్షన్ పెంచుతామని వాగ్దానం చేసి 1000 పంచడానికి 250 రూపాయలు చొప్పున దశల వారీగా 250 రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలకు పెంచారని అన్నారు.

శ్రీ రామాయణంపై పరీక్షలు రాసిన వారికి బహుమతులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమతం : మండల కేంద్రంలోని:గత రెండు రోజుల క్రితం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో అయోధ్యలో రామలల్లా విగ్రహ ప్రతిష్ట రెండవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రామాయణం పై అవగాహన పరీక్షలు రాసిన విద్యార్థిని,విద్యార్థులకు,మహిళ, పురుషులకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మతంలో ఉన్న రామాలయం వద్ద బుధవారం బహుమతులను అందజేశారు.ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థిని,విద్యార్థులలో మొదటి బహుమతి తేజస్వి (సంజీవ్ గౌడ్,ఎలక్ట్రిషన్ షాప్)రెండవ బహుమతి దివ్య,మూడవ బహుమతి అనన్య మొదటి రెండవ మూడవ బహుమతులు దీప్తి స్కూల్ కు చెందినవారు కావడం విశేషం.స్త్రీల విభాగంలో మొదటి బహుమతి సిద్ధమ్మ,రెండవ బహుమతి నికిత,మూడవ బహుమతి ఆర్.సాహితి (కడప),అలాగే పురుషుల విభాగంలో మొదటి బహుమతి రామతేజరెడ్డి, రెండవ బహుమతి ఎస్.ప్రకాష్, (మైదుకూరు)మూడవ బహుమతి టి.సుమంత్‌కు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి అధ్యాపకులు చెన్నారెడ్డి,సివి సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి,నాగిరెడ్డి,నాగేశ్వరరెడ్డి, ముచ్చర్ల శేషయ్య,రామిరెడ్డి, నారాయణస్వామి,నాగేశ్వరరావు, పూజారి శేషు పాల్గొన్నారు.

ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగి ఈశ్వర్ నాయక్ అనారోగ్యంతోమృతి

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మతం : కేంద్రంలోని సుగాలి తాండకు చెందిన అంకల్ నాయక్ రెండో కుమారుడు ఈశ్వర్ నాయక్ 35 అనారోగ్యంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఈశ్వర్ నాయక్ ప్రభుత్వ బ్యాంకులో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పోరుమామిళ్లలో అటెండర్ ఉద్యోగిగా పనిచేస్తూ గత సోమవారం అనారోగ్యంతో కర్నూలుప్రభుత్వ హాస్పటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం ఇంటికి వచ్చి తిరిగి మళ్లీ అనారోగ్యంతో ఉండడంతో కర్నూలు హాస్పిటల్ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని ఇటువంటి నవంబర్ నెలలో 31లో అంకాలు నాయక్ మృతి చెందాడని ఆయన మృతి మర్చిపోకు ముందే కుమారుడు మృతి చెందడంతో కుటుంబమంతా కన్నీరు మున్నేరు కావడం గ్రామం అంతా ఆశ్చర్యపోయారు. గ్రామాలలో విచ్చాయచ్చాయిలు నెలకొన్నాయి పలువురు ఉద్యోగస్తులు రాజకీయ నేతలు నాయకులు ఈశ్వర్ నాయక్ మృతదేహానికి నివాళులర్పించారు.

ట్రాక్టర్ బోల్తా: ఇద్దరు తమిళ కూలీల పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లి :ఘోర ప్రమాదం జరిగింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు ఏర్పాటు కోసం ఇనప సామాగ్రిని తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు తమిళ కూలీలు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. బుధవారం జరిగిన ఘటనకు సంబంధించి, స్థానికుల కథనం.. మదనపల్లి మండలం, బొమ్మన చెరువు గ్రామం, టేకులపాళ్యం వెళ్లే ఘాటు రోడ్డులో ట్రక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తమిళులు తీవ్రంగా గాయపడి కోమాలోకి చేరుకున్నారు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది

సెక్రెటరీ షాబాద్ సన్మానించిన మార్కెట్ వైస్ చైర్మన్ నౌషాద్

విశాలాంధ్ర-గుర్రంకొండ : తరిగొండ పంచాయతీ సెక్రెటరీగా పనిచేసిన షేక్ షాబాద్ బదిలీ కావడంతో వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నౌషాద్ మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరిగొండ గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహించిన షాబాద్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎనలేని సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు ప్రజలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు :ఇన్‌చార్జి మంత్రి సవిత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు అని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో సరికొత్త వెలుగులు నింపాలని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో అందరూ సంతోషంతో జీవించాలన్నారు.

జహంగీర్ బాషా సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని కొత్త బస్టాండ్ సమీపం లో ఉన్న జే బి హాస్పిటల్ నందు మంగళవారం జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం డి తాహిర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన రోబోకాన్ 3.0 సదస్సులో ఉత్తమ ప్రతిభను చాటి కడప జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన డాక్టర్ జహంగీర్ బాషా ని సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జె వి ఎస్ ఎస్ రాష్ట్ర సలహాదారుడు కె వి రమణ, రాష్ట్ర కన్వీనర్ మరియు టి డి పి నగర అధ్యక్షులు పి మన్సూర్ అలీ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, అబ్దుల్ వాజీద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో నవజీవన్ వృద్ధాశ్రమం అధినేత రాజశేఖర్, సంస్థ సభ్యులు సాధిక్ హుస్సేన్,షేక్ బాసీర్ తదితరులు పాల్గున్నారు.

వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు కొత్త సంవతరానికి ఒక్కరోజు ముందే వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్పంచ్ అన్ని సచివాలయాలు పరిధిలో నడుస్తూ కొత్తగా మంజూరైన వృద్ధాప్య పెన్షన్ రుద్రవరం షాహిదాకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షరీఫ్, మాజీ పంచాయతీ మేంబర్ గుర్రప్ప కోత మిల్లు యజమాని వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి సన్మానాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుని లెక్కల కొండారెడ్డికి భారీగా సన్మానాలు కార్యక్రమాన్ని తోటీ ఉపాధ్యాయులు వారి బంధువులు రాజకీయ నేతలు ఘనంగా సన్మానించారు. పదవివిరమణపొందిన కొండారెడ్డి ఉద్యోగరీతిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు విద్యాబోధనలో క్రమశిక్షణ క్రీడా రంగాన్ని ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు, పుల్లయ్య వెంకటేశ్వర్లు మండలా ఎంపీపీ, వీరనారాయణరెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీయపురెడ్డి శ్రీనివాసులురెడ్డి పోలి రెడ్డి సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్, యల్లటూరి సాంబశివరెడ్డి పూజా శివ యాదవ్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ :: కడప విభాగము

Tender Notice No: 09/EE/RIC/KDP/2025-26 తేది: 31.12.2025

షార్ట్ టెండర్ ప్రకటన

వైయస్ఆర్ కడప జిల్లా యందు 86.20 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 05 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేది 08.01.2026. టెండర్ స్వీకరణకు చివరి తేది 19.01.2026 మ.3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

కార్య నిర్వహక ఇంజనీర్

Before The III Addl. Motor Accidents Claims Tribunal: Nellore.

I.A.No.845/2025

M.V.O.P.No.206/2020

Syed Fashi Ahmed @ Fasi Ahammed Syed @ Fasa Ahmed @ Pasi Ahmed @ Fasi Ahmed .... Petitioner/Claimant

Vs

1. **Polireddy Venkata Ramana Reddy** and 6 others ...Respondents/Respondents

Notice

To,

R4. Nandyala Narasimha Reddy, S/o Malyadri Reddy, as per charge sheet Driver of Crime Vehicle i.e., Tractor and Trailer bearing No.AP-26-BK-8614 and AP-26-BK-8615, R/o Brahmanapalli Village, Marripadu Mandal, SPSR Nellore Dist.

R6. Sayyad Anwar, Father's name not known, Owner of Car bearing No. AP-02-CH-3583, R/o 10/353, Siva Nagar, Badvel Municipality, Badvel, Kadapa Dist-516227.

పై నెంబరున పిటిషనరు/క్లయిమెంట్ తే25-08-2025దిన కోర్టువారు M.V.O.P.No.206/2020 అను కేసును Dismiss చేసినందున, సదరు Dismissal Order ను Set-aside చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఆర్డరు 9, రూల్ 9 ఆఫ్ సి.పి.సి. ప్రకారం మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే 08.01.2026 దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేనాటి చంద్రశేఖర రెడ్డి, B.A.,B.L.,
పిటిషనరు/క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.